



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, నవంబరు 27, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-






# విమానయాన రంగానికి కొత్త దిశ

**హైదరాబాద్‌లో సఫ్రాన్ ఇంజన్ సేవా కేంద్రానికి ప్రధాని మోదీ వర్చువల్ ప్రారంభం**

**భారత్‌ను గ్లోబల్ ఎంఆర్‌ఓ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం**

**విమాన ఇంజిన్ల మరమ్మతులకు హైదరాబాద్‌కే పెద్ద ప్రాధాన్యం**

**ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త అవకాశాలు**

హైదరాబాద్: భారత విమానయాన రంగానికి కొత్త వెలుగునిచ్చే కీలక కేంద్రాన్ని హైదరాబాద్ ఆలింగనం చేసుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ ఏరోస్పేస్ సంస్థ సఫ్రాన్ రూ. 1,300 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 'లీప్' ఇంజిన్ల నిర్వహణ–మరమ్మతు–ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) కేంద్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇది వచ్చే ఏడాది నుంచి పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. సంవత్సరానికి దాదాపు 300 విమాన ఇంజిన్ల సేవలు అందించే సామర్థ్యంతో ఈ కేంద్రం పనిచేయనుందని వెల్లడించారు.

**భారత్ - వేగంగా ఎదుగుతున్న విమానయాన శక్తి**

ప్రధాని మోదీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న విమానయాన మార్కెట్లలో భారత్ ముందంజలో ఉందని చెప్పారు. దేశీయ వైమానిక రవాణా ఇప్పుడు ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా భారతీయ ఎయిర్‌లైన్స్ దాదాపు 1,500 కొత్త విమానాలకు ఆర్డర్లు ఇచ్చిన

- మిగతా 2వ పేజీలో

# గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధాన అతిథులుగా ప్రధానమంత్రి మోదీని ఆహ్వానించాలి

సమ్మిట్ మహోత్సవానికి జాతీయ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం

వ్యాపార ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశం

పెట్టుబడి ఒప్పందాలపై స్పష్టమైన కార్యాచరణపై సీఎం దృష్టి

స్టాల్స్–ప్లీనరీ ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

ఈవెంట్లకు ఒక్కో సీనియర్ అధికారిని నియమించాలని ఆదేశం




హైదరాబాద్: తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లను విపులంగా పరిశీలించారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ దేశ–విదేశాల్లోని వ్యాపారవేత్తలు, సంస్థాధిపతులు, విశిష్ట అతిథుల జాబితాను ముందుగానే సిద్ధం చేసి, వారందరికీ ఎటువంటి లోపం లేకుండా ఆహ్వానాలు పంపాలని అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌లో పెట్టుబడుల ఒప్పందాలను దశలవారీ ప్రణాళిక ప్రకారం అమలు చేయాలి అని సూచించారు. అధికారులు సీఎంను అప్డేట్ చేస్తూ ఇప్పటికే 2,600 మందికి ఆహ్వానాలు పంపించామని, సమ్మిట్ స్టాల్స్‌కు సంబంధించిన రూపకల్పనలను సిద్ధం చేశామని వివరించారు. దీనిపై సీఎం ప్రత్యేకంగా సూచనలు చేస్తూ ఁ ఇన్ఫ్రా, సంక్షేమం, పరిశ్రమ, వైద్యం వంటి అన్ని రంగాలకు చెందిన స్టాల్స్‌ను నాణ్యమైన విధంగా ఏర్పాటు చేయాలి అని చెప్పారు. ప్లీనరీ సమావేశాలపై మాట్లాడుతూ విభాగాల వారీగా మాట్లాడే వక్తలకు ముందుగానే స్పష్టమైన ప్రణాళిక, నిర్ణయించిన సమయ పరిమితి, మొత్తం కార్యక్రమానికి ఖచ్చితమైన క్రమపద్ధతి ఉండాలని సీఎం ఆదేశించారు.



# జాతీయ న్యాయ విధానం తీసుకురావాలి

::: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన

హాజరైన ఆరు దేశాల ప్రధాన సీజేఐలు



# పారిపోయిన వాళ్లను పట్టుకొచ్చే హక్కు ప్రభుత్వానికి ఉంది

రెడ్‌కార్నర్ నోటీస్ జారీని సమర్థించిన సుప్రీంకోర్టు

## బీసీ హక్కులపై రేవంత్ ప్రభుత్వమే కోత పెట్టింది: కేటీఆర్

42% రిజర్వేషన్ మాటలు మాయమాటలు

అసలు అమలు 17%కే పరిమితం

రాహుల్ గాంధీ స్పందించాలంటున్న కేటీఆర్



హనుమకొండ, నవంబర్ 26: బీసీ రిజర్వేషన్ల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఇప్పుడు కేవలం 17 శాతం మాత్రమే కేటాయించడం బీసీలతో పెద్ద మోసం చేశట్టేనని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమల్లో ఉన్న 24 శాతం రిజర్వేషన్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించిందని

- మిగతా 2వ పేజీలో



## రూ.50 వేల కోట్ల విద్యుత్ స్కామ్: హరీశ్

థర్మల్ ప్రాజెక్టుల అంచనాలు పెంచి భారీ దోపిడీకి రంగం సిద్ధం చేశారని విమర్శ

రూ.15-20 వేల కోట్ల మేర కృత్రిమ ఖర్చులు జోడించారని ఆరోపణ

లాభాస్పద డిస్కమ్‌లను ప్రైవేటీకరించాలనే కుట్ర ఉందని వ్యాఖ్య

త్వరలో రేవంత్ ప్రభుత్వ అంతర్రాష్ట్ర వ్యవహారాలు బహిర్గతం చేస్తామన్న హరీశ్



## బీసీ రిజర్వేషన్లపై మీ వైఖరి తెలియజేయండి

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో రిజర్వేషన్లపై వైఖరిని తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శు లు, రాష్ట్ర ఎన్నికల కమిషన్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణ డిసెంబర్ 10కి వాయిదా వేసింది. సంగారెడ్డి జిల్లాలోని గ్రామ పంచా యతీల్లో రిజర్వేషన్ల కోసం ఈ నెల 23న జిల్లా కలెక్టర్ (జిల్లా ఎన్నికల అధికారి) జారీ చేసిన గెజిట్‌ను రద్దు చేయాలని కోరు తూ ఆందోల్ మండలం రాంసాన్‌పల్లికి చెందిన మాజీ సర్పంచ్ కొరబోయిన ఆగమయ్య హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగ, చట్టబద్ధమైన, న్యాయ సూత్రాలను కచ్చితంగా పాటిం చిన తర్వాత బీసీల జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని కోరారు. వన్ మ్యాన్ కమిషన్ సూచించిన మేరకు 42 శాతానికి బదులుగా రాష్ట్రవ్యాప్తంగా 17.087 శాతం పంచాయతీ స్థానాలను కేటాయించడం సబబుకాద న్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీలకు ఒక్క స్థానాన్నీ కేటాయించకపోవడం ఆందోళనకరమన్నారు. ఎన్నికలకు జారీ చేసిన గెజిట్ కులాల మధ్య అసమానతను రుజువు చేస్తోందని చెప్పారు. ఈ కారణంగా అధిక జనాభా ఉన్న బీసీల హక్కులకు భంగం వాటిల్లుతుందని, అలాగే వారి ప్రాతినిధ్యం తీవ్రంగా త గ్గుతుందని నివేదించారు. హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల రి జర్వేషన్లకు సంబంధించి మార్గదర్శకాలను వెల్లడిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 46ను నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ ఒకట్రెండు రోజుల్లో

- మిగతా 2వ పేజీలో



# సబ్ కమిటీ నిర్ణయంతోనే 'హిల్ట్ పి'

కాలుష్యకారక పరిశ్రమలను తరలించేందుకే పాలసీ


తద్వారా సమకూరే ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చు చేస్తాం

విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రభుత్వానికి ఆర్థిక వనరులు సమకూరొద్దనే పాలసీపై బీఆర్ఎస్ ఆరోపణలు: మంత్రి శ్రీధర్‌బాబు

# దేవరకొండలో ఆర్ఎంపీ డాక్టర్ ఆగడాలకు అంతులేదా?

## వైద్యో నారాయణ హరి పదానికి పంగనామాలు పెడుతున్న ఆర్.ఎం.పి



- వైద్య వృత్తికి కలంకం తెస్తున్న ఆర్ఎంపి
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆర్.ఎం.పి డాక్టర్ తీరు
- వార్తలు రాస్తే జర్నలిస్టులను బెదిరించడమే అతని నైజమా?
- ఏ అర్హతతో పట్టడం నడిబొడ్డున ఆసుపత్రి, ఏ విద్యార్హతతో వైద్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడటమేనా అతడి ఆర్ఎంపీ వైద్యం
- ఆర్ఎంపీ డాక్టర్ ఆగడాలను ఆపేదెవరు
- ఎంబిబిఎస్ డాక్టర్లు అంటే ఆర్ఎంపీకి చులకన భావమేనా
- అధికారులను లెక్కచేయని శంకర్ దాదా
- అధికారులను ముడుపులతో మాయ చేస్తానంటున్న ఆర్ఎంపి





దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ : వైద్యం నారాయణం హరి అన్న మాటకు నేటి సమాజంలో ఎంతో గౌరవం ఉంది. వైద్యవృత్తిని కొనసాగించడం కోసం అహోరాత్రులు శ్రమించి వైద్య వృత్తిలో కొనసాగుతున్న వైద్యులను పక్కన పెడుతూ మేమే అసలైన వైద్యుడును అంటూ వైద్యులకు ధీటుగా తమ వైద్యాన్ని అందిస్తూ వైద్యవృత్తికి కళంకం తెస్తున్నటువంటి ఆర్ఎంపీ డాక్టర్ వైనంపై అర్హతకు మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపి పై వార్తలు రాయడం జీర్ణించుకోలేని ఆర్ఎంపీ డాక్టర్ విలేకరులను బెదిరింపులకు పాల్పడడం ఎవరినైనా చంపాన రాస్తే రాసుకో అంటూ నిర్లక్ష్యంగా నిసిగ్గగా సమాధానమిచ్చే ఈ ఆర్ఎంపీ డాక్టర్ ఆగడాలను ఆపేదెవరు మానవ ప్రాణాలకు అడ్డుకట్ట వేసేది ఎవరని సమాజం ప్రశ్నిస్తున్నటువంటి సమయంలో సమాధానం ఎవరు ఇవ్వాలి.

### అధికారులను లెక్కచేయని శంకర్ దాదా ఆర్.ఎం.పి

ఏ అర్హతతో పట్టణం నడిబొడ్డున బహిరంగంగా హాస్పటల్ ను పెట్టి అందులో ఆధునిక సదుపాయాలతో వసతులు కల్పిస్తూ అమాయక రోగుల్ని దోచుకుంటున్న ఇలాంటి ఆర్.ఎం.పి డాక్టర్ పట్ల ప్రభుత్వ వైద్య జిల్లా, డివిజన్, అధికారులు ఎందుకింత నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు అంతుచిక్కని రహస్యం. ఇది ఇలా ఉండగా ఈనెల 12వ తేదీన ప్రచురించిన వార్తకు జిల్లా వైద్యాధికారి డివిజన్ పరిధిలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కు ఆదేశాలిస్తూ కింది స్థాయి ఉద్యోగులతో పట్టణంలో ఎన్ని ఎక్కడ ఆర్ఎంపీ హాస్పిటల్స్ ఉన్నాయి అందులో మెడికల్ షాపులు గల ఆస్పత్రుల్లో ఎన్ని ఉన్నాయని రహస్యంగా విచారణ జరపడం గమనార్హం. అంతేకాకుండా పట్టణంలోని శంకర్ దాదా ఆర్ఎంపి జిల్లా స్థాయి అధికారి తమ ఆసుపత్రికి వచ్చారని వారికి అందాల్సిన ముడుపులు వారికి అందాయని అందర్నీ నమ్మించేలా అమావాస్య చీకటిలో విల్లు లేని బాణం వదిలేశాడు. అది కాస్త ఆ నోట ఈ నోట జిల్లా అధికారులు ముడుపులు తీసుకున్నారన్న వార్త తెల్లారేసరికి అందరికీ తెలిసిందన్న వార్త పట్టణంలో గుసగుసలు వినపడుతున్నాయి..

### ఎంబిబిఎస్ డాక్టర్లంటే ఆ ఆర్ఎంపి కి నచ్చదు

అర్హత ఉన్నా లేకున్నా మనిషి ప్రాణానికి ప్రాణం పోసే డాక్టర్ ఉన్నతమైన చదువులు చదువుతూ ఉన్నతమైన వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్లు అంటే ఆ శంకర్ దాదా ఆర్ఎంపీకి విలువ లేకుండా పోయింది. ఆయన దృష్టిలో హాస్పిటల్ అంటే ఆర్ఎంపీ వైద్యంతో కార్పొరేట్ వైద్యం చేయాలన్న దృఢ సంకల్పాన్ని అనువణువునా నింపుకున్న ఆర్ఎంపీకి నిత్యం గల్లాపెట్టలో ధనలక్ష్మి తిష్ట వేసి కూర్చోవాలన్నా ఆలోచనలో ఉంటూ కార్పొరేట్ వైద్యులు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటూ వారు కూడా వారి ప్రాణాలను సొమ్ము చేస్తున్నారని ఈ మహానుభావుడు ఉన్నతమైన ఆలోచన...

### వైద్య అధికారులు వెంటనే స్పందించాలి

ఏదేమైనా డివిజన్ జిల్లా స్థాయి వైద్యాధికారులు ఇలాంటి నకిలీ అర్హత లేని ఆర్ఎంపి శంకర్ దాదా ఆసుపత్రిని వెంటనే మూసివేయకపోతే రానున్న రోజుల్లో ఎలాంటి సంఘటనలు జరగగా పోదు అనేదానికి నిదర్శనమే ఈ ఆర్ఎంపి శంకర్ దాదా వైద్యం..

ఆర్ఎంపీ డాక్టర్ల నిర్లక్ష్యానికి వచ్చిరాని వైద్యానికి ప్రాణాలు హరించిన తర్వాత అధికారులు స్పందిస్తారా అన్న ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు. రోగుల యొక్క అవసరాలను అవకాశాలను వాడుకుంటూ అందిన కాడికి దండుకుంటూ వైద్య వృత్తికి కళాకాంతిస్తున్న ఈ డాక్టర్ పై స్పందించేటువంటి అధికారులు నిమ్మకు నిరత్తినట్టు వివరిస్తున్నారని బోగట్ట. ఆర్ఎంపీలు పీఎంపీలు గ్రామీణ ప్రాంతాలలో అత్యవసరమైన పరిస్థితుల్లో ప్రాథమిక వైద్యమే అందించాల్సినటువంటి అవసరం ఉన్నప్పటికీ పట్టణాలలో అన్ని హంగులతో కమర్షియల్ కాంప్లెక్స్ లలో దవాఖానాలను ఏర్పాటు చేసి ఎంబీబీఎస్ వైద్యులను తలదనేలా తమ ఇష్టానుసారంగా వైద్యం అందిస్తున్నప్పటికీ ప్రశ్నించేటువంటి మీడియాని సైతం చులకన భావనతో చూడడం నేటి సమాజంలో ఆనవాయితీగా కొనసాగుతూ ఉండడం సిగ్గుచేటు.

ఇదంతా తమకు ఎందుకు అంటూ వారిచ్చిన ముడుపులు మూల్యాలతోనే మేము పబ్బం గడుపుతామని అనుకునే అధికారులు ఉన్నా రోజు రోజురోజుకి గ్రామాలు దాటి పట్టణాలలో పట్టణాలు దాటి భాగ్యనగరాల్లో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ దీటుగా నకిలీ వైద్యం అందించి నిక్కాసుగా కాసుల వేట కొనసాగిస్తూనే ఉంటాడు...

# విమానయాన రంగానికి కొత్త రెక్కలు

హైదరాబాద్: భారత్ ప్రస్తుతం సంస్కరణల ఆధారిత దేశంగా మారి కీలక నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఫ్రాన్స్‌కు చెందిన దిగ్గజ ఏరోస్పేస్, రక్షణరంగ సంస్థ సఫ్రాన్ రూ. 1,300 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండ్రస్టియల్ పార్క్ సెజ్‌లో ఏర్పాటు చేసిన 'లీప్'ఇంజిన్ల నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ (ఎంఆర్‌ఓ) కేంద్రాన్ని (సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా) ప్రధాని బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. వచ్చే ఏడాది నుంచి కార్యకలాపాలు ప్రారంభం కానున్న ఈ కేంద్రంలో ఏటా 300 వాణిజ్య విమానాలకు చెందిన 'లీప్'ఇంజిన్ల సర్వీసింగ్ వీలవనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 'నేటి నుంచి భారత విమానయాన రంగం కొత్త పుంతలు తొక్కనుంది. సఫ్రాన్ కంపెనీకి చెందిన ఈ కొత్త కేంద్రం భారత్‌ను ఒక గ్లోబల్ ఎంఆర్‌ఓగా మార్చేందుకు సహాయపడుతుంది'అని చెప్పారు. ఈ కేంద్రం విమానాయన రంగంలో దేశ యువతకు ప్రత్యేకించి దక్షిణాది ప్రాంత యువతీయువకులకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. సఫ్రాన్ బోర్డు, అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భారత్‌పట్ల వారికి ఉన్న విశ్వాసం, ఆశాభావాన్ని గమనించినట్లు పేర్కొన్నారు. దేశంలో సఫ్రాన్ పెట్టుబడులు ఇదే వేగంతో కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా సఫ్రాన్ బృందానికి ప్రధాని అభినందనలు తెలియజేశారు. భారత విమానయాన రంగం ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్‌లలో ఒకటని ప్రధాని మోదీ చెప్పారు. దేశీయ విమానయాన మార్కెట్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉందని వివరించారు. దేశ ప్రజల ఆకాంక్షలు కొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయన్న ఆయన.. వాటి ఫలితంగా దేశంలో విమాన ప్రయాణానికి డిమాండ్ పెరుగుతోందన్నారు. డిమాండ్‌ను తీర్చడానికి విమానయాన సంస్థలు విమానాల సంఖ్యను పెంచుకుంటున్నాయని తెలిపారు. భారతీయ విమానయాన కంపెనీలు 1,500 కంటే ఎక్కువ కొత్త విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చినట్లు మోదీ పేర్కొన్నారు. విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్నందున ఎంఆర్‌ఓ కేంద్రాల అవసరం కూడా పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం మరమ్మతుల కోసం దేశంలో 85 శాతం విమానాలు విదేశాలకు వెళు_న్నాయని.. ఈ పరిణామం విమానయాన సంస్థల ఖర్చుల పెరుగుదల, సర్వీసుల్లో జాప్యానికి కారణమవుతోందని మోదీ పేర్కొన్నారు. ఇది దేశ విమానయాన రంగానికి ఏమాత్రం మంచిది కాదని.. అందుకే ప్రపంచంలోని ప్రధాన ఎంఆర్‌ఓ కేంద్రాల్లో ఒకటిగా భారత్‌ను నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.





## నూతన ఎస్పీని కలిసిన మాజీ సర్పంచ్

వార్త మిర్రర్ నవంబర్ 25... వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వనపర్తి జిల్లా ఎస్పీ, వనపర్తి జిల్లా పానగల్ మండలం మహ్మదాపూర్ మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీ గ్రామంలో ఎలక్షన్లు ప్రశాంతంగా జరుపుకోవాలని మాజీ సర్పంచ్ జయరాములు కి సూచించడం జరిగింది



## తెలంగాణ రాష్ట్ర సాధనకు దీక్ష దివాస్ ఆమరణ నిరాహార దీక్ష చారిత్రక మలుపు

### :::మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నవంబర్ 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ చేసిన పోరాటంలో చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్న రోజు 2009 నవంబర్ 29వ తేదీ "దీక్ష దివాస్" పేరున కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష చారిత్రక మలుపు అని అన్నారు. 29 నుంచి ప్రారంభమైన ఈ ఉద్యమం విశాల ప్రజా ఉద్యమంగా మారి సంబంధ వర్గాల సహకారం, సకల జనుల పోరాటం, అమరుల త్యాగఫలం వల్ల తెలంగాణ రాష్ట్రం సహకారమైందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ జిల్లా కమిటీ, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## అతిధుల కోలాహలం మధ్య నామని లక్ష్మి కృతిక పుట్టు వస్త్ర అలంకరణ మహొత్సవం.

### హాజరైన సూరపల్లి- నామిని వారి బంధుమిత్రులు

ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : వనస్థలిపురం, పనామా మధుర ఫంక్షన్ హాల్ లో నామని వెంకటేష్- స్వాతిల కుమార్తె లక్ష్మి కృతిక నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమం బంధుమిత్రుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సూరపల్లి సత్యనారాయణ కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు, రాచకొండ రాచప్ప సమితి నాయకులు సూరపల్లి వెంకటేష్ వారి బంధుమిత్రులు లక్ష్మీ కృతిక ను ఆశీర్వదించారు అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన విందు భోజనాల్లో బంధుమిత్రులతో పాల్గొన్నారు ఈ పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో నామని వెంకటేష్ స్వాతిల బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## రూ.50 వేల కోట్ల పవర్ స్కామ్

హైదరాబాద్: పదేళ్లపాటు అన్ని వర్గాల సంక్షేమానికి చిరునామాగా ఉన్న తెలంగాణను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భారీ కుంభకోణాలకు కేంద్రంగా మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రూ.50 వేల కోట్ల అతి పెద్ద పవర్ స్కామ్‌కు రూపకల్పన చేసి 30 నుంచి 40శాతం కమీషన్లు దండుకునేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ల పేరిట రూ.15 వేల నుంచి రూ.20 వేల కోట్ల ్యఅంచనాలు పెంచి భారీ స్కామ్‌కు పాల్పడుతోందని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రతీ చర్య వెనుకా 'కమీషన్'అనే మిషన్ దాగుంటుందని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. 'రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు నిర్మాణానికి ఎన్‌టీపీసీ, జెన్‌కోలో తక్కువ రేటుతో ముందుకు వచ్చే వారికి అవకాశమిస్తామని చెప్పడం పెద్ద డ్రామా. ఒక మెగావాట్ ఉత్పత్తికి ఎన్‌టీపీసీకి రూ.12.23 కోట్లు, జెన్‌కోకు రూ.14 కోట్లు అవుతుందని ఇప్పటికే డీపీఆర్‌లు ఇచ్చాయి. గతంలో యాదాద్రి ప్లాంటును రూ.8.63 కోట్లు, భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రూ.9.74 కోట్లకే నిర్మించాం. కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం ఒక్కో మెగావాట్ ఉత్పత్తికి రూ.14 కోట్లు పెట్టేందుకు సిద్ధమవుతోంది. గతంలో యూనిట్ విద్యుత్‌కు రూ.5 వెచ్చించడాన్ని తప్పుపట్టిన రేవంత్.. ఇప్పుడు రూ.8 నుంచి రూ.10 ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. 800 మెగావాట్ల ఒక్కో ప్లాంటు నిర్మాణ వ్యయం రూ.10,880 కోట్లు కాస్తా పూర్తయ్యే నాటికి రూ.15 వేల కోట్లకు చేరుతుంది. అదే జరిగితే యూనిట్ విద్యుత్ వ్యయం రూ.10కి పెరుగుతుంది. మూడు 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్లకు రూ.50 వేల కోట్లు ఖర్చు అయితే అందులో 80 శాతం అప్పు, మరో 20శాతం జెన్‌కో ఖర్చు చేస్తుంది. చెప్పులు ఎత్తుకుపోయే వారికి రూ.40వేల కోట్ల అప్పు, రూ.10వేల కోట్ల పెట్టుబడి ఎలా వస్తాయో చెప్పాలి. ఎన్‌టీపీసీ నుంచి యూనిట్ ధర రూ.4.88 నుంచి రూ.5.96 వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఒప్పందం చేసుకుంది.

# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లో నిలచిన నీటి సమస్య ను పరిష్కరించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు..

**మారబోయిన రవియాదవ్ స్వంత ఖర్చుల తో 8వ సారి నీరు మోటార్ లతో తొలగింపు..**





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్-106లోని పాపిరెడ్డి కాలనీ ప్రాంతంలోని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటితో పూర్తిగా నిండిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని పాపి రెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జ్ లో మురుగు నీరు తొలగించిన మారబోయిన రవి యాదవ్ .సొంత ఖర్చుతో ఎనిమిదో సారి నీరు తొలగించడం జరిగింది. వర్షాకాలం అయిపోయి కూడా నెల రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఏ అధికారి కానీ నాయకుడు కానీ ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్ కానీ పట్టించుకోన్న పాపాన పోలేదు. ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జ్ నుండి 40 నుంచి 50 వేల వాహనాలు రోజు ప్రయాణిస్తాయి. చందానగర్,హుడా కాలనీ వెళ్ళడానికి ఈ అండర్‌పాస్ ఉపయోగపడుతుంది ప్రత్యామ్నాయ మార్గంగా లింగంపల్లి చుట్టూ తిరిగివెళ్లితే సుమారు 5 కిలోమీటర్ల దూరం అవుతుంది, అండర్‌పాస్ ఉపయోగిస్తే ఇది కేవలం 2%-%3 కిలోమీటర్లు పరిధిలో ఉంటుంది. దిశాబద్ధత లేకపోవడంతో లింగంపల్లి అండర్‌పాస్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ సంభవించటం, పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణంలో తీవ్ర అసౌకర్యం అనుభవించటం సాధారణం అయింది.మారబోయిన రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు సంబంధిత జి హెచ్ ఎం సి విభాగాలు, స్థానిక కార్పొరేటర్ కానీ నాయకులు కానీ ఈ సమస్య పరిష్కారాన్ని శాశ్వతంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, వాకిటి శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, మోష తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా హరికృష్ణ చారి..

**నియామక పత్రం అందించిన బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఉద్యమం కార్యవర్గ కార్య చరణ కార్యవర్గం కూర్పు 2026 .. 2027 నియామకంలో భాగంగా తెలంగాణరాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శేరిలింగంపల్లి నివాసి శ్రీపురం హరికృష్ణచారి ని నియమించి నియమాక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరిరామచంద్ర యాదవ్. బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలకు , మండల, గ్రామకమిటీలు ఏర్పాటు చేసి మంచి వ్యక్తులకు బిసి ఉద్యమాన్ని నడిపించి అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేసే వాళ్లకు నియమించడం జరుగుతున్నందున ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం రోజు హరికృష్ణ చారిని రాష్ట్ర సంయుక్త ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందించడం జరిగింది. ఈ పదవి రెండు సంవత్సరాల పాటు ఉంటుంది.తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక చేపట్టే కార్యక్రమాలు, ఉద్యమ పోరాటంలో భాగంగా అందరితో కలిసి పని చేయాలని సూచిస్తూ అధికారమే అంతిమ లక్ష్యంగా మన పోరాటపటిమని చాటాలని సూచించడం జరిగింది. ముఖ్యంగా పేదలకు విద్యా వైద్యం ఉపాధి విషయంలో సహాయపడుతూ,కార్యనిర్వాహణ గురించి మొత్తం కార్యవర్గం ప్రణాళిక ప్రకారం 2026 మరియు 2027 కు గాను నియమించడం జరుగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నమ్మకం తో అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఉండాలనిహరికృష్ణ చారిని ఆర్గనై జింగ్ సేక్రటరీగా నియమించడం జరిగింది. కార్యక్రమంలో కార్యక్రమంలో బటరాజు సంఘం తరపున బంటు రాజు పాల్గొన్నారు.

# నెహ్రూ ఆలోచనా విధానమే దేశాభివృద్ధికి మూలం

**డా. మువ్వా**

**ప్రతి విద్యార్థి చేతుల్లో రాజ్యాంగం ఉండాలి.డా. రాజు.**

**నెహ్రూ లౌకిక విధానం ఆదర్శప్రాయం. కస్తూరి ప్రభాకర్**



మిర్యాలగూడ నవంబర్ 26 :-( వార్త మిర్రర్)నెహ్రూ ఆలోచన విధానమే దేశానికి మార్గదర్శకమని ఈ దేశంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం నుండి ఐఐటి స్థాపించడం వరకు నెహ్రూ విధానాలు ఎంతో మంచి ఫలితాలను సాధించగలిగాయని ఎంతో దూరదర్శతో నెహ్రూ విదేశాంగ విధానాన్ని రూపొందించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ మువ్వ రామారావు అన్నారు. 14 నవంబర్ నెహ్రూ జయంతి నుండి1949 నవంబర్ 26న రాజ్యాంగ ల ఆమోదించిన దినాన్ని పురస్కరించుకొని బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై పాఠశాల విద్యార్థుల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాజ్యాంగ దినోత్సవం స్ఫూర్తిలో గ్రంథాలయ రీడర్స్ కు నిర్వహించిన రాజ్యాంగ అమలు తీరు ఎదురవుతున్న సవాళ్లు అనే అంశం మీద పెట్టిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ మువ్వ రామారావు మాట్లాడుతూ నాటి దేశ చరిత్రను క్షుణ్ణంగా విద్యార్థులు చదవాలని రానురాను చరిత్ర వక్రీకరణకు గురవుతుందని, నెహ్రూ ఆలోచన విధానం గురించి విద్యార్థులు తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక వేత్త డాక్టర్ జె.రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్క విద్యార్థి క్షుణ్ణంగా చదవాలని రాజ్యాంగాన్ని అవపాసన పట్టినప్పుడే హక్కులు విధులు బాధ్యతలు తెలుసుకుంటామని భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా శాస్త్రీయ ధోరణిలో ఆలోచించి భవిష్యత్ కు బాటలు వేయాలన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు కన్సోలేషన్ విభాగంలో వరుసగా సాయి, రక్షిత, ఆఫీసా, శివాని, అఖిల, మొదటి బహుమతి దేహశ్రీ రెండవ బహుమతులు మహేందర్, చంద్రిక మూడో బహుమతి ఆయేషా సిద్ధికి స్పందన జయదీప్, ఉపన్యాస పోటీలలో విద్యార్థులు తేజస్విని అభిలాష్ రెడ్డి గెలుచుకున్నారు. గ్రంథాలయ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి డాక్టర్ రాజు భారత రాజ్యాంగ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.కొండల్ రెడ్డి, భారత్ బచావో జిల్లా అధ్యక్షులు ఉదయ, కిరణ్మయి, సుధాకర్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా అంగన్వాడి టీచర్లు జాగ్రత్త తీసుకోవాలి




మిర్యాలగూడ నవంబర్ 26:-( వార్త మిర్రర్) బాల్యవివాహాలు, శిశు విక్రయాలు జరగకుండా అంగన్వాడి టీచర్లు అప్రమత్తంగా ఉండాలనీ నల్లగొండ జిల్లా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలోని రైతువేదికలో సిడిపిఓ రేఖల మమత ఆద్వరంలో జరిగిన మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు సూపర్ వైజర్లు, టీచర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అదేవిధంగా శిశు విక్రయాలు చట్టవిరుద్ధమని, చట్టపరమైన దత్తత చేసుకోవాలన్నారు. బాలికలపై వేధింపులు జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా టీచర్స్ సెంటర్స్ పరిధిలోని ప్రజలకు చట్టపర దత్తత గురించి అవగాహన కల్పించవలసిందిగా టీచర్లకు వివరించారు. సీడీపీఓ మమత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించవలసిన నెలవారి కార్యక్రమాలు సెంటర్ పరిశుభ్రంగా ఉంచుకోవడం, సమయపాలన పాటించడం, పిల్లల ప్రీ స్కూల్ విషయంలో తగు జాగ్రత్తలు, నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను పిల్లలకు అందించాలన్నారు. అదేవిధంగా లబ్ధిదారులకు అందించే ఫుడ్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలెనని, ఎప్పటికప్పుడు ఫుడ్ క్వాలిటీ చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన ఎన్హెచ్టిఎస్, పోషన్ ట్రాకర్ యాప్ లలో రిపోర్ట్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవలెనని వివరించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ టీచర్స్ వారి పరిధిలో భృణ హత్యలు, శిశు విక్రయాలు, బాల్యవివాహాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. అదేవిధంగా చట్టపర దత్తత మిషన్ వాత్సల్య వెబ్సైట్ గురించి వివరించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు ఎస్.రాధిక, నజీమా బేగం మొహ్మద్, వాణి, లీలాకుమారి, నిహారిక, హేమా దేవి, నాగమణి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ రమణిఆశ్రిత ఎన్జిఓ శోభ, కవితబ్లాక్ కో ఆర్డినేటర్ కవితఅంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండి రహీమ్ షరీఫ్

**మైనార్టీ సమస్యల**
**పరిష్కారానికి కృషి చేయాలి : బిర్ల ఐలయ్యకు వినతి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి హైదరాబాద్ అసెంబ్లీ ఛాంబర్ లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలసిన. మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ లో మైనార్టీలకు తిరుమల తరహాలో అవకాశం కల్పించాలని కోరారు, ఆలయ వ్యాపారాల్లో మైనారిటీలకు అవకాశం కల్పించాలని, ఆటో యూనియన్ లో మైనార్టీలకు ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు అందించేలా కృషి చేయాలని తెలిపారు, పాత గుట్టకు వెళ్లే భక్తులు కు ఉపయోగించే టగాలు జట్కా బండి లకు , వారికి ప్రభుత్వం ఇన్సూరెన్స్, కల్పించాలని తెలిపారు



# రాజ్యాంగదినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం కు ఘన నివాళులు..

చందానగర్ వార్త మిర్రర్ : నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరిం చుకొని బుధవారం తెలంగాణ మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ వారిత్య తుకారం నాయక్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘము రాష్ట్ర అధ్యక్షులు పోతురాజు లాల్లయ్య హాజరయ్యారు చందానగర్ జిహెచ్ఎంసి మున్సిపల్ సర్కిల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాలయ్య మాట్లాడుతూ ప్రజలందరికీ భారత రాజ్యాంగమే ఒక ఆయుధంగా నిలబడి ఉన్నది అని పేర్కొన్నారు అందుకు నేటి 76వ రాజ్యాంగ దినోత్సవమే సజీవ సాక్ష్యం భారతదేశంలోని విద్య, వైద్యం, ఉద్యోగ తదితర ఆర్థిక రాజకీయ సమాజక పరమైన న్యాయపరమైన చట్టపరమైన రంగంలో సైతం అనేక హక్కుల కల్పించబడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమం లో దేవనూరి నరసింహ, లక్ష్మి, నవీన్, ఖాజ మియా తదితరులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- వంగూరు మండలం జాజలా గ్రామంలో పులిజాలా కృష్ణయ్య భార్య నాగమణి బుధవారం నాడు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందింది. విషయం తెలుసుకున్న మిత్రులు భాదిత స్థలానికి చేరుకుని మృతదేహానికి నివాళులు అర్పించారు. మిత్రుని మరియు పిల్లల్ని ఓదార్చారు.మృతురాలు అంత్యక్రియల నిమిత్తం రఘుపతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న మిత్రులు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సురేష్,గౌతమ్, శేఖర్,సీతరాముడు, ఫారుఖ్,దినేష్ రెడ్డి,సైదులు తదితర మిత్రులు పాల్గొన్నారు.




# స్వయంకృషే యువతకు శ్రీరామరక్ష

**- మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్**

కల్వకుర్తి నవంబర్ 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- యువతకు స్వయంకృషే శ్రీరామరక్ష అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో ప్రయాణిస్తుంది అని తెలిపారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన నరసింహ గౌడ్ ఏర్పాటుచేసిన ఎన్ ఎస్ టి పాయింట్ ను రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన నరసింహ గౌడ్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో నరసింహ గిరి జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలసిన వైదేహి నగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు

ఎల్బీనగర్,26నవంబర్ బి.యన్.రెడ్డి డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి.నెం.981/2022) అధ్యక్ష, కార్యదర్శులుగా పోగుల రాంబాబు, రాజేందర్ రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ని కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కాలనీ కమిటీతోపాటు కాలనీ సభ్యుల సమక్షంలో ఎమ్మెల్యేతో కాలనీలో నెలకొన్న అనేకసమక్షంలో ఎమ్మెల్యేతో కాలనీలో నెలకొన్న అనేక సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంలో కాలనీ సమస్యల గురించి వారితో చర్చించడం వారు స్పందించి సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు వేణుగోపాల్, విద్యాసాగర్, నూరుద్దీన్, వెంకట్ రెడ్డి, కోటేశ్వరయ్య, చక్రధర్, వెంకటేష్ గౌడ్, మూర్తి, శ్రీనివాసులు మరియు కాలనీ సభ్యులు శేషారెడ్డి, అనిల్ కుమార్, రాజన్, వినోద్ రామ్మూర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలి....

## విస్డం విద్యార్థుల చే ట్రాఫిక్ నియమాలు, ప్రమాదాల పై అవగాహన ర్యాలీ ....

## అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎస్సై సుధీర్ రావు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన విస్డం స్కూల్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు బుధవారం రోజు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు, ప్రమాదాల మీద రాయికల్ మండల కేంద్రం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులుట్రాఫిక్ సిగ్నల్స్, హెల్మెట్, సీట్ బెల్ట్, వాహనాల వేగం నియంత్రణ, జీబ్రా క్రాసింగ్, రోడ్డు మలుపులు, వంతెనలు వంటి సూచికల నమూనాలను తయారు చేసి కూడలి ల వద్ద ప్రదర్శించారు. రోడ్డు భద్రత, జాగ్రత్తలకు సంబందించిన నినాదాలను నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. విద్యార్థులు ట్రాఫిక్ పోలీస్, ద్విచక్ర వాహనాలు, కార్లు, మొబైల్, వంటి వేశధారణలు వేసి, అందరి చేత ట్రాఫిక్ నియమాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ అవగాహన ఆ ర్యాలీని ప్రారంభించి కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న రాయికల్ ఎస్ఐ సుధీర్ రావ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ అందరూ పాటించాలని, విద్యార్థి దశలోనే పిల్లలకు ఇలాంటి చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహించే విధంగా వారిని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ కు పోలీస్ శాఖ యొక్క సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో నిత్యం జరుగతున్న రోడ్డు ప్రమాదాలు చూస్తుంటే టెక్నాలజీ పెరుగుతుందని సంతోషపడాలో దాని వలలో పడి యువత వేగవంతమైన బైకులు, కార్లు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకోకుండా, వారిని బెదిరించి స్థోమతకు మించిన వాహనాలు కొనుగోలు చేయించి వాటిని అతివేగంగా నడిపి ఎంతో మంది వారి ప్రాణాలను కోల్పోతున్నారు. ఇంకొంత మంది ఎదుటివారి ప్రాణాలను తీస్తున్నారు. దానివలన ఎన్నో కుటుంబాలకు తీరని లోటు మిగులుతుందని అన్నారు. ఆక్సిడెంట్ అంటే ఒక వ్యక్తి కాకుండా ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియమాల మీద అవగాహన కల్పిస్తూ, అతివేగంగా వాహనాలు నడిపే వారిమీద కఠిన చర్యలు తీసుకుని, లైసెన్స్ లేని యువతకు వాహనాలు ఇచ్చేవారి పై కేసులు నమోదు చేస్తే ఇలాంటి ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అక్రమంగా అడవులను నరికేవారు డాగ్ స్క్వాడ్ కళ్ల నుంచి తప్పించుకోలేరు

## రాయికల్ ఫారెస్ట్ అధికారి భూమేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26:

అడవుల్లో టేకు చెట్లను అక్రమంగా నరికి పరారయ్యే కలపదొంగల దుశ్చర్యలు పెరగడంతో రాయికల్ ఫారెస్ట్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రత్యేకంగా జన్నారం డాగ్ స్క్వాడ్‌ను రాయికల్‌కు రప్పించారు. డాగ్ స్క్వాడ్ అడవిలో విస్తృతంగా తనిఖీలు జరపగా టేకు చెట్లను నరికేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫారెస్ట్ అధికారి భూమేష్ మాట్లాడుతూ%ొ% అడవులను నరికేవారైనా, టేకు చెట్లను అక్రమంగా దొంగిలించేవారైనా డాగ్ స్క్వాడ్ కళ్ల నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టీ. భూమేష్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పద్మ, సెక్షన్ ఆఫీసర్ మల్లన్న, విజయ్ కుమార్,బీట్ ఆఫీసర్ రత్నాకర్, బేస్ క్యాంపు వాచర్ బాపూరావు,జన్నారం డాగ్ స్క్వాడ్ బీట్ ఆఫీసర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

## 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తింపు పటిష్ట బందోబస్తు : ఎస్పీ అశోక్ కుమార్

## మొదటి విడుతలో 7 మండలాలు, 122 గ్రామ పంచాయతీలు

## రెండవ విడుతలో 7 మండలాలు, 144 గ్రామ పంచాయతీలు

## మూడవ విడుతలో 6 మండలాలు,119 గ్రామ పంచాయతీలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పూర్తి శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజున కలెక్టరేట్ లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిప్యూటి ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ నిన్న సాయంత్రం ప్రెస్ రిలీజ్ చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీలలో పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ఫోటోలను, పోస్టర్లను వెంటనే తీసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి విడుతలో కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాలు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్ పల్లి, వేములవాడ నియోజకవర్గంలోని 3 మండలాలు మేడిపల్లి, కథలాపూర్, భీమారం. ఫేజ్-1 లో మొత్తం 122 గ్రామాలలోని 1172 వార్డులకు డిసెంబర్ 11 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ విడుతలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 జగిత్యాల, జగిత్యాల రూరల్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, చొప్పదండి నియోజకవర్గంలో 2 మండలాలు మల్యాల, కొడిమ్యాల. ఫేజ్-2 లో 144 గ్రామలలోని 1276 వార్డులకు డిసెంబర్ 14 న ఎన్నికల నిర్వహణ. లిమూడవ విడుతలో ధర్మపురి నియోజకవర్గంలోని 6 మండలాలు ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి లకు సంబంధించి ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫేజ్-3 లో 119 గ్రామంలోని 1088 వార్డులకు డిసెంబర్ 17 ఎన్నికల నిర్వహణ. 3 నుండి 4 గ్రామ పంచాయతీలకు కలిపి క్లస్టర్ల వారీగా ఒక ఆర్వో, ఏఆర్వోలను నియమించామని, ఇందుకు సంబంధించి ఆర్వోలకు, ఏఆర్వోలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించి సిసి టీవి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 6,07,263 ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 2,89,702 కాగా, మహిళలు 3,17,552 కాగా ఇతరులు 9 మంది ఉన్నారని కలెక్టర్ వివరించారు. మొదటి విడుతలో నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని ఏర్పాటు చేస్తామని, చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ

గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు ఎన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 75 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాన్ని తనిఖీలు నిర్వహించే నేపద్యంలో డబ్బులు, మద్యం పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పోస్టర్లను రవాణా చేసే సమయంలో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26 ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 76 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి మూలాధారం అని, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యా%శీ%గా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి ఐపీఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు, సైదులు ఆర్ఎస్ఐ లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన రామాజీపేట విద్యార్థిని



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల రామాజీపేట్ చెందిన ఎనుగంటి సాహిత్య అమెచ్యూర్ కబడ్డీ రాష్ట్రస్థాయిలో డిసెంబర్ నెల రెండు నుండి నాలుగు వరకు నల్గొండ జిల్లా లో జరిగే జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, యువజన క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం:

## అందుగుల సైదులు మాదిగ చందంపేట మండల అధ్యక్షులు



దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ :డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 76సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేవరకొండలో బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందుగుల సైదులు మాట్లాడుతూ.. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజలకు స్వేచ్ఛ,స్వాతంత్ర్యం, హక్కులను కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అనికొనియాడారు. రాజ్యాంగ హక్కులను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు ఉద్యమించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ కుమార్ చాట్ల ప్రశాంత్ కుక్కల మల్లయ్య ఎలిమినేటి ఈశ్వర్ దర్శనం శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

## విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం

## ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్



దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 23 నెలల పాలనలో హానికర మద్యానికి ఆ శాఖకు మంత్రిని కేటాయించి భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని,విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పథకాలను నిర్వీర్యం చేస్తూన్నారని బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. బుధవారం నాడు దేవరకొండ లో ని వివిధ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం కళాశాలల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్ మాట్లాడుతూ...విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ మరియు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని,రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఎనిమిది వేల కోట్లు, పేద విద్యార్థుల కార్పొరేట్ స్థాయి విద్య అందించే బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని,రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని, ప్రభుత్వానికి మద్యం ద్వారా వచ్చే ఆదాయంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై వారికి ప్రత్యేక మంత్రి నియామకంపై లేదని, ముఖ్యమంత్రి గారు తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఎన్నికల హామీల్లో విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్ టాప్ లు ఇస్తామని చెప్పారని మరి నేటి ఎందుకు ఇవ్వడం లేదని, వెంటనే ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేయకపోతే ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పల్లె చైతన్య,జె సంజయ్, ఎండి హుస్సేన్,భానుప్రసాద్, శంకర్,శివ, మురళి తదితరులు వున్నారు.



# భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

## రాయికల్ మున్సిపల్ కమీషనర్ మనోహర్ గౌడ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 26

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కార్యాలయములో డా,, బి. ఆర్. అంబేద్కర్ కి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేయనైనది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీ టి. మనోహర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయానికి మూలాధారమైన భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని తెలిపినారు. రాజ్యాంగ వారసత్వం, స్ఫూర్తిని కొనసాగిస్తూ, విలువలను కాపాడుతూ సమ్మిళిత, సుసంపన్నమైన ప్రగతిశీల భారతావని నిర్మాణం కోసం, భిన్నత్వంలో ఏకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రజాస్వామిక స్ఫూర్తితో మనమంతా ముందుకు నడుద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ బి. వెంకటి, కార్యాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలి



మిర్యాలగూడ నవంబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండల గ్రామపంచాయతిల ఎన్నికలలో బిఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి కోరారు. ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి పార్టీ పటిష్టతను, కెసిఆర్ 10 సంవత్సరాల అభివృద్ధి మార్కును నిరూపించాలని మిర్యాలగూడ మండల పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షంగౌడ్, ఒగ్గు జానయ్య, భోగవిల్లి వెంకటరమణచౌదరి, పాశం నరసింహరెడ్డి, జెట్టి లింగయ్య యాదవ్, సజ్జల శ్రీనివాస రెడ్డి, ఎలకాని రమణ, చేలిమెండ్ల పద్మయ్య, గజ్జల కోటిరెడ్డి, తుమ్మల ఫణికుమార్, పులి జగదీష్ బాబు, శ్రీరాం, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాందాస్ నాయక్, మాలావాత్ రవీందర్ నాయక్, పోలగాని శ్రీను , హరిబాబు, చలికంటి యాదగిరి ఉన్నారు.



# బూజునూరు గ్రామంలో 'రాజగృహం'లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

## సంఘ మిత్ర సొసైటీ ఫౌండర్ సరిగొమ్ముల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో

## నిరుపేద పిల్లలకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణీ



బూజునూరు నవంబర్ 26 వార్త మిర్రర్ :బూజునూరు గ్రామంలో మొదటిసారిగా భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులను కలిపి సామాజిక మార్పును తీసుకురావడానికి ఒక వనరు కేంద్రంగా, గ్రంథాలయంగా రూపుదిద్దుకుంటున్న తన కొత్త ఇల్లు 'రాజగృహం' లో సరిగొమ్ముల హరిప్రసాద్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద పిల్లలకు సైకిళ్లు, నీటి బాటిళ్లు పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలోని ముఖ్య అంశం. నిత్యం అన్యాయాలు, అత్యాచారాలు భరిస్తున్న వెనుకబడిన వర్గాల వారికి రాజ్యాంగం ఎంతో ముఖ్యమని, అది వారిని ఎలా విముక్తి చేసిందీ తెలిపిన హరిప్రసాద్, "మన సమాజంలోని వ్యక్తినే మన నాయకుడిగా ఎన్నుకోవడానికి ఓటు ఎలా సాధనమవుతుంది, అది సాధ్యం కావడానికి మొత్తం సమాజం ఏకమై చేతులు చేతులు కలపాలి" అని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ టీచర్ గరిగ చంద్రయ్య, రాజ్యాంగ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, "గ్రామ చరిత్రలో ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటిసారి. ఇది నిర్వహించిన హరిప్రసాద్ ను మెచ్చుకోవాలి. సమాజ శ్రేయస్సు కోసం అతను చేపట్టే ప్రతి కార్యక్రమానికి మనమందరం తోడ్పడాలి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 'సమాజానికి తిరిగి చెల్లించండి' సూత్రాన్ని అతను నిజంగా అనుసరిస్తున్నారు" అని ప్రశంసించారు. దళితరత్న సరిగొమ్ముల మనోహర్ ఈ కార్యక్రమానికి హాజరై గ్రామస్తులను సంబోధించారు. హరిప్రసాద్ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, "అమెరికాలో సుఖంగా జీవితాన్ని గడపగలిగినా, ఆ జీవితాన్ని వదిలి, గ్రామం, గ్రామస్తుల అభివృద్ధి కోసం, సామాజిక, ఆర్థిక రూపాంతరం కోసం తిరిగి వచ్చారు" అని అభినందించారు. గ్రామంలో సామూహిక చైతన్యం, సామాజిక బాధ్యతలపై దృష్టి సారించిన ఈ కార్యక్రరమ గ్రామానికి ఒక కొత్త దిశ నిర్దేశిస్తుందని గ్రామస్తులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సరిగొమ్ముల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సరిగొమ్ముల నాగరాజు, మురళి, లక్ష్మణ్, ఇల్లందులో సదానందం, సోమిడి చేరాలు, పాస్టర్ బాలరాజు, గ్రామ హమాలీ కార్మికులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకొండలో నిత్యం సిసి రోడ్లపై ప్రమాదాలు

## స్పీడ్ బ్రేకర్లు, మ్యాన్ హోల్స్ మూతలు లేక నిత్యం ప్రమాదాలు

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరిన కాలనీవాసులు

## సూచిక బోర్డులను, నియంత్రణ బోర్డులు కూడా ఏర్పాటు చేయాలి





దేవరకొండ నవంబర్ 26 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో గడచిన వారం రోజుల్లోనే పలు కాలనీలో అనేక ప్రమాదాలకు నిఘంటువుగా సిసి రోడ్లు. దేవరకొండపట్టణంలో నూతనంగా వేసిన సిసి రోడ్లు కొన్నిచోట్ల నిత్యం ఏదో ఒక కాలనీలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడ మ్యాన్ హోల్స్ మూతలు పెట్టకుండా వదిలేసిన వాటి దగ్గర కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టణంలోనే హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ నుండి ఐబి బంగ్లాకు వెళ్లే దారిలో బుధవారం సాయంత్రం పాఠశాలలు విడిచి పెట్టే సమయంలో నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి లో మూలమలుపు వద్ద వేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో స్వల్ప గాయాలతో క్షతగాత్రులు బయటపడ్డారు. ఢీకొట్టిన ద్విచక్ర వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయని సిసి రోడ్లు వేసి కనీసం మాసం గడిచిన ఇంతవరకు ఆ మ్యాన్ హోలు్ను మూసివేయలేదని ఇలాంటి ప్రమాదాలు నిత్యం ఉదయం సాయంత్రం మధ్యాహ్నం తేడా లేకుండా జరుగుతూనే ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇక్కడ ప్రమాదాలు జరుగుతాయని ఈ నాలుగు రోడ్ల కూడలిలో (వేగ నియంత్రణ) స్పీడ్ బ్రేకర్లు వేయాలని ఎన్నిసార్లు కోరిన కాంట్రాక్టర్ అధికారులు స్పందించలేదని కాలనీవాసులు తెలిపారు. ఏదేమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే తప్పకుండా ఇక్కడ స్పీడ్ బ్రేకర్లను వేయడమే కాకుండా వాటిపై సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### మున్సిపాలిటీ అధికారి వివరణ

ఈ విషయమై దేవరకొండ మునిసిపాలిటీ అధికారి నీ ఫోన్ ద్వారా వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని వెంటనే ఎక్కడ (వేగనియంత్రణ) స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తామని పట్టణంలో ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని అధికారి తెలిపారు.

# చింతల భూపాల్ రెడ్డి గారి ఆశయాలను సాధిస్తాం....

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు.దండా అరుణ్ కుమార్,



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26చౌటుప్పల్ మున్సిపాలిటీలో నీ 9 ,11,17,18,20, వార్డుల లో భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో కాలనీవాసులు నివాళులు అర్పించండి జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ఏ ఆపద వచ్చిన పరిష్కారానికి దిక్కయి నిలిచాడని అన్నారు. భూపాల్ అన్న స్ఫూర్తితోనే చౌటుప్పల్ నాలుగు ఎంపీటీసీలను గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. పార్టీ నిర్మాణంలో ఒక ప్రణాళిక బద్ధంగా యువ కార్యకర్తలను నిరంతరం ప్రోత్సహిస్తూ కొత్త తరాన్ని తయారు దిశగా కార్యకర్తల వ్యక్తిగత మంచి చెడులు తెలుసుకుంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటూ చిన్న పెద్దలను అన్న, తమ్మి,అంటూ అందరినీ కలుపుకొని పోయి మృదుస్వభావిగా అందరి నాలుకల్లో మెదలాడే వాడని అన్నారు. చౌటుప్పల్ మండల ప్రజలందరికీ పెద్ద దిక్కుగా ఉంటూ పార్టీలకు అతీతంగా ఎంత తెగని పంచాయతీలను కూడా భూపాల్ రెడ్డి పరిష్కారం చేసేవాడని అన్నారు. చౌటుప్పల్ కి ఒక పెద్ద దిక్కును కోల్పోయామని ప్రజలందరూ విలపిస్తున్నారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు శాఖ కార్యదర్శి గుణముని ఐలయ్య, 11వ వార్డు శాఖ కార్యదర్శి చింతకింది పాండు,17వ వార్డు కార్యదర్శి ఎండి ఖయ్యూం ,20వ వార్డు కార్యదర్శి ఎం డి జానీ బాయ్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, గోపగోని లక్ష్మణ్, బత్తుల దాసు, కందగట్ల ఆనంద్, ఎండి రేష్మ, గుణముని రాములు, కలకుంట్ల శివ, రహీం, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, వెల్తురు జంగయ్య ,ఎండి హమీద్ ,గంట శంకర్ రెడ్డి, ఎండి కాసిం ,తదితరులు పాల్గొనడం జరిగింది..

# నూతనంగా ఎన్నికయిన నల్గొండ డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేతకు ఓయూ జేఏసీ సంపూర్ణ మద్దతు... ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26...తెలంగాణ ఉద్యమ కారుడు, బీసీ బిడ్డ పున్నా కైలాష్ నేత నూతనంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియమించినందుకు ఓయూ జేఏసీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని ఓయూ జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఓయూలో బుధవారం మాట్లాడుతూ పున్నా కైలాష్ నేత తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు పెట్టిన జైలు జీవితం గడిపి రాష్ట్రం కోసం పోరాటం చేశారన్నారు.. అదే ఉద్యమ పంథాలో 2014 లో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినపటినుంచి పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తూ అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం వివిధ హోదాల్లో పని చేయడం జరిగింది. మునుగోడు నియోజకవర్గం నుంచి 2014 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగ పడ్డాడు. అయినా మొక్కవోని దీక్ష తో రేవంత్ అన్న పీసీసీ అయినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు శ్రమించాడన్నారు.ఆయన సేవలు గుర్తించిన హై కమాండ్ సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో నల్గొండ డీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైనారనిఇది జీర్ణించుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన అనుచరునికి డిసిసి అధ్యక్షునిగా పదవి రాలేదని కైలాష్ నేతపై కక్ష గట్టి హై కమాండ్ కి లేఖ రాయడం జరిగిందని, మేము ఓయూ జేఏసీ పక్షాన మంత్రి ని ప్రశ్నిస్తున్నామన్నామనిచెప్పారు. బీసీ బిడ్డ, పద్మశాలి బిడ్డకు అధిష్టానం పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నావన్నారని ప్రశ్నించారు.నీకు బీసీ ల ఓట్లు అవసరం లేదా ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే వుండాలా ఒక బీసీ నాయకునిగా ఎదగనీయవా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు నువ్వు ఇచ్చే మర్యాద ఇదేనా అన్నారు.మీరు ఎన్ని సార్లు వ్యక్తిగతంగా తిట్టుకున్నా క్రమశిక్షణ చర్యలు ఉండవు కానీ ఒక బీసీ బిడ్డ బీసీల హక్కుల కోసం పోరాడితే అక్కసు వెళ్లగగ్గుతవా అన్నారు. నాలుగేండ్లు కింద వీడియోని ఇప్పుడు బయటపెట్టి వైరల్ చేసి మానసికంగా రాజకీయంగా బధనం చేయడానికి నీచ రాజకీయం చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ ఓయూ జెఏసి పున్న కైలాస కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది రాబోయే రోజులలో ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేసిన బీసీలమంతా ఏకమై నిన్ను ఓడగోడతాం. ఇప్పటికైనా బీసీల మీద నీ కక్షపూరిత రాజకీయాలు పక్కకు పెట్టి పున్నా కైలాస నేతకు సంపూర్ణ మద్దతు తెలియజేయాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# శ్రీ అయ్యప్ప దేవాలయం నికి 1పిన్ , మనిటర్, వైర్ లేష్ మౌత్, 4 మౌతులు, 2డిక్కీలు, 3తాలలు, అందజేత



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26 : చౌటుప్పల్ మున్సిపాలిటీ చెందిన కచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర సందర్భంగా అయ్యప్ప దేవాలయానికి భజన మండలి సంబదిన 1పిన్ %ఐజీ%, మనిటర్, వైర్ లేష్ మౌత్, 4 మౌతులు, 2డిక్కీలు, 3తాలలు, 2గజ్జలు దేవాలయ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామికి అందజేసినారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కమిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతుకంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.గురుస్వామి కుటుంబంనికి అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు.దేవాలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, బోరేం రాజశేఖర్ రెడ్డి,సుక్క సుదర్శన్,తీరందాస్ జగన్నాథం, గుంటోజు ఆంజనేయ చారి,తదితరులు పాల్గొన్నారు



# వృద్ధురాలి మెడలో బంగారు పుస్తెలతాడు నిందితుడి అరెస్టు

మిర్యాలగూడ నవంబర్ 26:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో వృవృద్ధురాలి మెడలో పుస్తెలతాడు లాక్కెళ్లిన నిందితుడిని అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ కు చెందిన మందడి వినోద్ మద్యం, పేకాటకు బానిసై అప్పులు చేసి తీర్చలేక దొంగతనాలు ప్రారంభించాడని తెలిపారు. ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు పల్సర్ బైక్ పై మిర్యాలగూడ పట్టణంలో గుర్తు తెలియని వృద్ధురాలి మెడలో నుండి బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లాడని తెలిపారు హుజూర్ నగర్ చేరుకుని అతని స్నేహితురాలు షేక్ నజ్మాకు ఇచ్చి ఆమె పేరు మీద శ్రీ రామ్ ఫైనాన్స్ లో పెట్టి రూ.2,30?000 లోన్ తీసుకుని రూ.80,000లు అప్పు తీర్చి మిగిలిన 1,50, 000రూపాయలతో పేకాట ఆడి పోగొట్టుకున్నాడని తెలిపారు. అప్పుల వాళ్ల ఒత్తిడి ఎక్కువ కావడంతో డబ్బు లేకపోవడంతో ఈ నెల 25న మిర్యాలగూడ పట్టణానికి వచ్చి చైన్ స్నాచింగ్ చేద్దామని పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద వేచి చూస్తూ ఉండగా పెట్రోలింగ్ చేస్తున్న ఇద్దరు పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించామన్నారు. అదే రోజు రెండో నిందితురాలు నజ్మను పట్టుకుని వచ్చి విచారించామన్నారు. వినోద్ నుండి 3 తులాల బంగారు పుస్తెలతాడు, పల్సర్ బైక్, సెల్ ఫోన్, టోపీ, ఫేస్ మాస్క్, నజ్మనుండి ఫైనాన్స్ లో పెట్టిన డాక్యుమెంట్స్ స్వాదీనం చేసుకున్నామని తెలిపారు. సి సి కెమెరాల ద్వారా కేసు చేధించామని తెలిపారు. ఛేదించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ జే.సోమనర్సయ్య, ఎస్ఐ బి. రాంబాబు, ఎ ఎస్ ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ స్వర్ణనాయక, కానిస్టేబుల్స్ ఎండి.అక్బర్ పాషా, జీ.లక్ష్మయ్య, ఎం.రామక్రిష్ణ, కె. కళ్యాణ్, బి. మణిదీప్, ఎన్. రాజశేఖర్ లను డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

# నల్గొండ డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేతకు పద్మశాలి యువజన విభాగం సంపూర్ణ మద్దతు.. దోర్నాల గజేందర్ నేత



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 26...

తెలంగాణ ఉద్యమ కారుడు, బీసీ బిడ్డ పున్నా కైలాష్ నేత నూతనంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియమించినందుకు పద్మశాలి యువజన విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దోర్నాల గజేందర్ నేత డిమాండ్ చేశారు. పున్నా కైలాష్ నేత తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు పెట్టిన జైలు జీవితం గడిపి రాష్ట్రం కోసం పోరాటం చేశారన్నారు.అదే ఉద్యమ సమయంలో 2014 లో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినపటినుంచి పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తూ అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం వివిధ హోదాల్లో పని చేయడం జరిగింది. మునుగోడు నియోజకవర్గం నుంచి 2014 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగ పడ్డాడు. అయిన మొక్కవోని దీక్ష తో రేవంత్ అన్న పీసీసీ అయినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు శ్రమించాడన్నారు.ఆయన సేవలు గుర్తించిన హై కమాండ్ సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో నల్గొండ డీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైనారని ఇది జీర్ణించుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన అనుచరునికి డిసిసి అధ్యక్షునిగా పదవి రాలేదని కైలాష్ నేతపై కక్ష గట్టి హై కమాండ్ కి లేఖ రాయడం జరిగిందని, పద్మశాలి యువజన సంఘం పక్షాన మంత్రి ని ప్రశ్నిస్తున్నామన్నామనిచెప్పారు. బీసీ బిడ్డ, పద్మశాలి బిడ్డకు అధిష్టానం పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నావన్నారని ప్రశ్నించారు.నీకు బీసీ ల ఓట్లు అవసరం లేదా ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే వుండాలా ఒక బీసీ నాయకునిగా ఎదగనీయవా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు నువ్వు ఇచ్చే మర్యాద ఇదేనా అన్నారు.మీరు ఎన్ని సార్లు వ్యక్తిగతంగా తిట్టుకున్నా క్రమశిక్షణ చర్యలు ఉండవు కానీ ఒక బీసీ బిడ్డ బీసీల హక్కుల కోసం పోరాడితే అక్కసు వెళ్లగగ్గుతవా అన్నారు. నాలుగేండ్లు కింద వీడియోని ఇప్పుడు బయటపెట్టి వైరల్ చేసి మానసికంగా రాజకీయంగా బధనం చేయడానికి నీచ రాజకీయం చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ ఓయూ జెఏసి పున్న కైలాస కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది రాబోయే రోజులలో ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేసిన బీసీలమంతా ఏకమై నిన్ను ఓడగోడతాం. ఇప్పటికైనా బీసీల మీద నీ కక్షపూరిత రాజకీయాలు పక్కకు పెట్టి పున్నా కైలాస నేతకు సంపూర్ణ మద్దతు తెలియజేయాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



## నూతనంగా ఎన్నికయిన నల్గొండ డిసిసి అధ్యక్షుడు కైలాష్ నేతకు ఓయూ జేఏసీ సంపూర్ణ మద్దతు... ఓయూ జేఏసీ చైర్మన్ బాలకృష్ణ నేత

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 26...తెలంగాణ ఉద్యమ కారుడు, బీసీ బిడ్డ పున్నా కైలాష్ నేత నూతనంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ నియమించినందుకు ఓయూ జేఏసీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నామని ఓయూ జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఓయూలో బుధవారం మాట్లాడుతూ పున్నా కైలాష్ నేత తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు పెట్టిన జైలు జీవితం గడిపి రాష్ట్రం కోసం పోరాటం చేశారన్నారు.. అదే ఉద్యమ పంథాలో 2014 లో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినపటినుంచి పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను నెరవేరుస్తూ అన్ని ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం వివిధ హోదాల్లో పని చేయడం జరిగింది. మునుగోడు నియోజకవర్గం నుంచి 2014 నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగ పడ్డాడు. అయినా మొక్కవోని దీక్ష తో రేవంత్ అన్న పీసీసీ అయినప్పటి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు శ్రమించాడన్నారు.ఆయన సేవలు గుర్తించిన హై కమాండ్ సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో నల్గొండ డీసీసీ అధ్యక్షునిగా ఎన్నికైనారనిఇది జీర్ణించుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన అనుచరునికి డిసిసి అధ్యక్షునిగా పదవి రాలేదని కైలాష్ నేతపై కక్ష గట్టి హై కమాండ్ కి లేఖ రాయడం జరిగిందని, మేము ఓయూ జేఏసీ పక్షాన మంత్రి ని ప్రశ్నిస్తున్నామన్నామనిచెప్పారు. బీసీ బిడ్డ, పద్మశాలి బిడ్డకు అధిష్టానం పదవి ఇస్తే ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నావన్నారని ప్రశ్నించారు.నీకు బీసీ ల ఓట్లు అవసరం లేదా ఎన్ని ఏండ్లు అయినా రెడ్డిలే వుండాలా ఒక బీసీ నాయకునిగా ఎదగనీయవా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన నాయకులకు నువ్వు ఇచ్చే మర్యాద ఇదేనా అన్నారు.మీరు ఎన్ని సార్లు వ్యక్తిగతంగా తిట్టుకున్నా క్రమశిక్షణ చర్యలు ఉండవు కానీ ఒక బీసీ బిడ్డ బీసీల హక్కుల కోసం పోరాడితే అక్కసు వెళ్లగగ్గుతవా అన్నారు. నాలుగేండ్లు కింద వీడియోని ఇప్పుడు బయటపెట్టి వైరల్ చేసి మానసికంగా రాజకీయంగా బధనం చేయడానికి నీచ రాజకీయం చేస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖబర్దార్ ఓయూ జెఏసి పున్న కైలాస కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది రాబోయే రోజులలో ఏ ఎలక్షన్లో నువ్వు పోటీ చేసిన బీసీలమంతా ఏకమై నిన్ను ఓడగోడతాం. ఇప్పటికైనా బీసీల మీద నీ కక్షపూరిత రాజకీయాలు పక్కకు పెట్టి పున్నా కైలాస నేతకు సంపూర్ణ మద్దతు తెలియజేయాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.